GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 7-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కిల్లింగ్ మాంజాకు చెక్ పడేనా..?

- రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్న వాహనదారులు.
- సంక్రాంతి సమయంలో చోటు చేసుకుంటున్న ఘటనలే దానికి నిదర్శనం...
- నిషేధం ఉన్నా గుట్టుగా విక్రయాలు.
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలంటున్న జనాలు.
- చైనీస్ మాంజా క్రయవిక్రయాలపై కఠిన చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా ప్రజలు.

2లో

సంక్రాంతి వస్తోందిొ సరదాలు తెస్తోంది అనుకునే లోపేొమళ్లీ చైనా మాంజా డేంజర్ బెల్స్ మోగిస్తోంది.గాలిపటం మాంజా మిగులుస్తున్న విషాదాలు అన్నీఇన్నీ కావు..మనుషుల ప్రాణాలను సైతం మాంజా దారం బలి తీసుకుంటోంది.దీనికీ ప్రత్యేక్ష సాక్షం గత సంవత్సరం చైనా మంజా వల్ల వేర్వేరు ఘటనల్లో గాయపడ్డ చిన్నారులు,పెద్దవాళ్ల వాళ్లే.చైనా మాంజా.. పదునుగా ఉండటమే ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలుస్తుంది.ఇంత డేంజర్ అయినా మార్కెట్‌లో చైనా మాంజా విక్రయానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు.పోలీసులు సోదాలు చేసి కేసులు నమోదు చేస్తున్నా ఫలితం లేకుండాపోతోంది. ఈ దుస్థితి నెలకొనడానికి కారణం అధికారుల నిర్లక్ష్యం,వ్యాపారుల అత్యాశ,పతంగులు ఎగురవేసే వారి బాధ్యతారాహిత్యం అని చెప్పాలి.మనుషుల, పక్షుల పాలిట యమపాశంగా మారిన మారిన చైనా మాంజాను అమ్మకుండా వికారాబాద్ జిల్లాలో పోలీస్, అటవీ, మొదలైన శాఖల అధికారులు అడ్డుకట్ట వేస్తారా.? లేదా ఏమైనా అమ్ముకొని అనుకోని గాలికి వదిలేస్తారా అనేది ఈ సంక్రాంతి పండుగ సమయంలో వేచి చూడాలి

# గ్రామీణ వైద్యుల కార్పొరేట్ వైద్యం..!!

- పరిమితికి మించి వైద్యం..అడిగే వారే లేరు..
- కమిషన్లతో కక్కుర్తి.. మాయమాటలతో రిఫరెన్స్
- వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యంతో.. గ్రామీణ వైద్యుల విచ్చలవిడి వైద్యం.




7లో

# పట్టపగలు వృద్ధురాలిని నిర్బంధించి దోపిడీ

- దిండుతో నోరు మూసి.. టీవీ సౌండ్ పెంచి..
- వృద్ధురాలి నగలు దోచుకున్న ఆగంతకులు
- 11 తులాల బంగారం అపహరణ
- దొంగల్లో ఇద్దరు మహిళలూ
- ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పట్టపగలు ఇంట్లోకి చొరబడ్డ అగంతకులు ఓ వృద్ధురాలిని నిర్బంధించి గంటకుపైగా ఆ ఇంట్లో గడిపి ఆమె ఒంటిపై ఉన్న సుమారు 11తులాల బంగారు నగలను అపహరించారు. ఈ ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. కొడుకు లండన్‌లో ఉంటుండగా వృద్ధురాలు ఒంటరిగా ఉంటుందని తెలుసుకున్న వారే ఈ ఘటనకు పాల్పడ్డారు. వృద్ధురాలి రోధనలతో స్పందించిన స్థానికులు ముగ్గురు సభ్యులున్న ముఠాలో ఒకరిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

మిగతా 10లో

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

-చౌటుప్పల్ సీఐ జి. మన్మథకుమార్

చౌటుప్పల్,జనవరి 06,క్రైమ్ మిర్రర్ : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని,రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, సైబర్ నేరాల పట్ల అవగాహన ఉంటే తప్ప వాటి నుంచి తప్పించుకోలేరని, సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్ సూచించారు. మంగళవారం అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలు,వ్యసనాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ జి మన్మధకుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమ నిబంధనలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.విద్యార్థి దశలోనే న్యాయవ్యవస్థలోని చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షత ప్రయాణ పద్ధతులు, రోడ్డుపై ఎలా సురక్షతంగా నడవాలి రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలు, వాహనాలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ సీట్ బెల్ట్ వాడక ప్రాముఖ్యత, రోడ్లపై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం




ఇవ్వాలని అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి మొబైల్ కి వచ్చే ఓటీపీల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్ మీడియా పై జాగ్రత్తగా ఉంటూ రీల్ పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు, ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి మొబైల్ వినియోగం తగ్గించుకొని చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులను చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై, ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ భార్గవ్, పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల బహిరంగ సభ ను జయప్రదం చేయండి

రాజపేట, జనవరి 06(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి సమావేశం కామ్రేడ్ ఎండి దస్తగిరి అధ్యక్ష జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై



వందేళ్లు పూర్తి చేసుకున్నదని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజులేని పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాలను నిర్మించి వెట్టి చాకిరివిముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికిరాజీ లేని పోరాటాలు నిర్వహించి న ఘనత సిపిఐ ది అని అన్నారుభూమి కొరకు గుత్తి కొరకు వెట్టిచాకరి విముక్తి కొరకు నిజాం నిరంకుశ పాలనను గద్దదించడానికి జరిగిన మహోత్ర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలు 3000 గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీని అని అన్నారు ఆనాటి తెలంగాణ పోరాటాల ఫలితంగానే పాలకులు భూసంస్కరణ చట్టం గరీబీ ఆటో బ్యాంకుల జాతీయ కరణ అనేక సంస్కరణ చేయవలసి వచ్చిందని పోరాటాల ద్వారానే దేశంలో కార్మిక సంక్షమ చట్టాలను సాధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీ దే అన్నారు యూపీఏ ప్రభుత్వంలో కేంద్రంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ పార్టీ కృషి చేసిందని అన్నారు కేంద్రఇందులో ఉన్న నరేంద్ర మోడీ సర్కారు 2014లో ప్రతి కుటుంబాన్ని 15 లక్షలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారులకు వచ్చిన బిజెపి ఈనాటికి కూడా అమలు చేయకపోవడం కాగా ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగా పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేస్తుందన్నారు దేశ సంపదను ఆధాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దూచిపెడుతుందన్నారు అదే విధంగా ఆపరేషన్ కగారి పేరుతో వందలాది మంది మావోయిస్టులను చంపిన ఘనమైన చరిత్ర బిజెపి సర్కారుకు దక్కిందని దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగమిశక్తులు కోరుకుంటున్నారని ఈ నేపథ్యంలో 100 సంవత్సరాలు ముగింపు సభ ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా రాజపేట మండలం నుండి వందలాది మందిని తరలించాలని అన్నారు. ఈ సమితి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర లింగం జిల్లా సమితి సభ్యులు గాదగాని మాణిక్యం మండల సహాయ కార్యదర్శి ఇంజా హేమలత ఎండి దస్తగిరి జంగా అంజయ్య మంగ ఐలయ్య ఎడ్ల ప్రభాకర్ రాములు గుంటి యాదగిరి సిద్దులు దొరగొల్ల సత్తయ్యరచ్చ నర్సింలు శ్రీనివాస్ గొరైల పోశయ్య పాల్గొన్నారు



## తహశీల్దార్ ను సన్మానించిన సర్పంచ్ రామలింగయ్య

మునుగోడు క్రైమ్ మిర్రర్ జనవరి 06 : మునుగోడు తహశీల్దార్ నేలపట్ల నరేష్ ను కొరటికల్ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య సాధారణంగా కలిసి శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..ఉప సర్పంచ్ మందుల అంజయ్య, బొల్లం శ్రీను,వార్డు సభ్యులు దండు లింగయ్య,అద్దంకి రామలింగం, మాలిగ యాదయ్య,అద్దంకి అంజయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో తహసిల్దార్ కార్యాలయం పూర్తి చేయాలి



పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్ జనవరి 06: కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయ భవన పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. నిర్మాణ పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, పనులను వేగవంతం చేసి తప్పనిసరిగా రెండు నెలల లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందించాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న ఈ భవనం నాణ్యత ప్రమాణాలతో పూర్తవాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో కార్యాలయం అందుబాటులోకి వస్తే మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా చేరతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కమాన్‌పూర్ ఎమ్మార్వో వాసంతి,ఆర్ఐ స్రవంతి,ఎంపీడీవో ప్రియాంక,ఎంపీ ఓ సౌమ్య,కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్.వార్డు మెంబర్ గుంజపడుగు నవీన్ ,తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి : ఖదీర్

మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(ఆమనగల్లు): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన యండి ఖదీర్ ఉపసర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం రహమంతపూర్లోని హజ్రత్ శిరీన్ షావలి దర్గా షరీఫ్ వద్ద మైనార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక చాదర్ సమర్పించి ఫాతేహాలు, దువా కార్యక్రమం చేపట్టారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైనా సందర్భంగా మాడ్గుల మైనార్టీ నాయకులు సలీమ్ ఆధ్వర్యంలో మహ్మద్ ఖదీర్ ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఖదీర్ మాట్లాడుతూ.. గిరికొత్తపల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఖాసీం, జహంగీర్, షరీన్ బాబా, హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ వంశీకృష్ణ

**పరిశుభ్రత,సౌకర్యాలపై సూచనలు.. మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశం**



**మంచిర్యాల జనవరి 6 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులు, విభాగాలను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా ఆరా తీశారు. రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వైద్య అధికారులు, సిబ్బందికి ఎంపీ సూచించారు. ఆసుపత్రిలో మందుల కొరత ఉన్నట్లు తన దృష్టికి రావడంతో, ఇకపై ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో తనకు పరిచయమైన డ్రైవర్ శంకర్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ వంశీకృష్ణ, ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోము

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య**

**సజ్జాపూర్ ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 6:** ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల బ్యాగరి రాములు ఇంటి కూల్చివేత ఘటనపై గత నెలలో బాధిత కుటుంబాన్ని కలిసి సంఘటనపై సమగ్ర విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం సజ్జాపూర్ గ్రామానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ బాధితుడు బ్యాగరి రాములుకు రూ.25,000 పరిహార చెక్కును అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బక్కి వెంకయ్య మాట్లాడుతూ.. బాధితుడికి పరిహారం అందజేయడానికే తాను వచ్చానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని, బాధితులకు అండగా నిలవకుండా దాడి చేసిన వారి వైపు నిలవడం సరికాదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని చెడగొట్టే చర్యలను సహించబోమని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ సుప్రియ, పోలీస్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రామన్నపేట, జనవరి 06(క్రైమ్ మిర్రర్):** రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ మెగా క్రీడోత్సవం ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం సన్నాహక మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య హాజరై వారు మాట్లాడుతూ మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేటలో వివిధ గ్రామాల యువతని కోరడం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ క్రీడాకారులని ప్రోత్సహిస్తూ మండల స్థాయి నియోజకవర్గస్థాయి పార్లమెంట్ స్థాయిలో కబడ్డీ క్రికెట్ వాలీబాల్ కోకో లాంటి ఆటలు పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న అన్ని గ్రామాల యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ,బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, కార్యదర్శులు బందెల సంజీవ, రేపాక లింగస్వామి,బిజెపి నాయకులు రాపోలు రమేష్, సింగు శంకర్ రెడ్డి, బొడ్డు పెళ్లి సైదులు,మేడి పరశురాం, ఐలాపురం అశోక్,గురజాల నవీన్ రెడ్డి, గురజాల నిరంజన్ రెడ్డి,దాకోజీ నాగరాజు, కంచి రమేష్,ఎర్రబోయిన వెంకన్న, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఐఎస్ఎస్డి క్యాలెండర్ ఆవిష్కరించిన బక్కి వెంకటయ్య

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 06:** ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 2026 క్యాలెండర్ మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1927 లో మార్చ్ 13న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వీయ హస్తాలతో ఆవిష్కరించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కుల మత వర్గాలకు అతీతంగా యువకులు, మహిళలూ, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి వారి సమగ్ర అభివృద్ధికై పాటుపడాలన్న తపనతో ఈ సంఘం ఏర్పరచడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి 99 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత సాయమ్మొల్ల నర్సింగ్ రాజ్, పంభాల దుర్గప్రసాద్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబెర్స్ ఇమ్మయ్య, స్వర్ణలత, ఎర్దనూర్ మల్లేశమ్, నాయకులు కృష్ణ, నాగేష్, వెంకటేష్, ప్రవీణ్, కృష్ణ, వీరేశం, వీరన్న చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రజక వృత్తిదారులను కార్మికులుగా గుర్తించాలన్న గోపి రజక

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

**బడ్జెట్ కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలి**

**102 జీవోను అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలి**

**మహబూబ్నగర్, జనవరి 06(క్రైమ్ మిర్రర్):** నీళ్ళు నిధులు నియామకల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రజకుల జీవితాల్లో ఏమి మార్పు లేదని ఆనాటి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి 12 గం.లు పనిచేసే మమ్మల్ని కార్మికులుగా గుర్తించాలని సమగ్రమైన సమాచారాన్ని అందజేశాం. ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోబీ కాంట్రాక్టు సంబంధించిన 102 జీవోను అమలు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో ఈనాటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రజకుల సంక్షేమం కోసం మాట్లాడారు కాబట్టి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరారు. వృత్తిదారులకు పింఛన్లు, హెల్త్ కార్డులు, జీవిత భీమా సౌకర్యం , డబుల్ బెడ్రూంలో అవకాశాలు , విద్యుత్ అఘాయిత్యాలకు ఇస్త్రీ షాపులు దగ్ధమైతే నష్టపరిహారం , ప్రతిఒక్కరికీ తెల్ల రేషన్ కార్డులు , వృత్తిదారుల పిల్లలకు కార్పోరేట్ చదువులు , అధునాతన సాంకేతికతతో దోబీఘాట్ ఏర్పాటు చేసి ప్రజాసంక్షమ ప్రభుత్వం అని చాటిచెప్పే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు.



# వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..!

జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్): కలెక్టరేట్‌లో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖకు చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పశుగణాభివృద్ధికి మరియు పశువుల ఆరోగ్య సంరక్షణకు పశువైద్యులు అందిస్తున్న సేవలను అభినందించారు. నూతన సంవత్సరంలో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు మరియు అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్.?జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ అశోక్. కార్యవర్గ సభ్యులు: ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ, కోశాధికారి డాక్టర్ సునీల్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ రాకేష్.?ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి విచ్చేసిన పశువైద్యులు డాక్టర్లు గంగప్రసాద్, శ్రీప్రియ, రవీందర్, శైలజ, తిరుపతి, దివ్యశ్రీ, వేణుగోపాల్, హేమలత, వసుపావని తదితరులు పాల్గొన్నారు.



# కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టిన మాజీ సర్పంచ్



### న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు..

పెద్దపల్లి జిల్లా సబితం క్రైమ్ మిర్రర్ జనవరి 6 న్యూస్: తన మానసిక పరిస్థితిని ఆసరాగా తీసుకొని రూ.కోట్లు విలువ చేసే భూమిని డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తుల నుండి భూమిని ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య అతని కుమారుడు సతీష్ మాట్లాడుతూ, తమకు కామన్పూర్ మండలం పేరపల్లి శివారులో 4ఎకరాల 28గుంటల వ్యవసాయభూమి ఉన్నదని, 2023లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన తనను మభ్యపెట్టి, మద్యానికి బానిసను చేసి, బెదిరించి, భౌతిక దాడులు చేసి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషం తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. రూ.2కోట్లు విలువచేసే భూమిని అధికారులతో కుమ్మక్కై బ్లాక్ లిస్టు నుండి తొలగించి మరీ ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చుంచు సదయ్య అనే వ్యక్తి మధ్యవర్తిత్వం చేశాడని పేర్కొన్నారు. తనను మూడు నెలలపాటు వేంకటేశం ఇంట్లోనే నిర్బంధించి, పిచ్చి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తూ మంచివాడిలా నటించి తనతో సంతకాలు చేయించుకున్నాడని కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రస్తుతం తమ కుటుంబం రోడ్డున పడిందని, రాజకీయ పలుగుబడితో తమను బెదిరింపులకు గురిచేస్తున్నాడని భయాందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ భూమిని తమకు ఇప్పించాలని వేడుకున్నారు.

# సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం..!

### సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ హెచ్చరిక ▪ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
### సంక్రాంతి పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి
### రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ.., పరిమిత వేగంలో ప్రయాణించి, సురక్షిత ప్రయాణం చేయండి
### పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 26: సంక్రాంతి పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు వస్తుండటంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, పరిమిత వేగంలో ప్రయాణం చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు.

**జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు:**

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుందని ఎస్పి చెప్పారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కరివికొండ స్వప్న అశోక్

చౌటుప్పల్.జనవరి06. క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం 2026 సంవత్సర టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కరివికొండ స్వప్నఅశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాలు విద్యా వ్యవస్థ బలోపేతానికి కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.టీఎస్ యుటిఎఫ్ ద్వారా ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యా ప్రమాణాల పెరుగుదలకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో,ఉత్తమ ఫలితాలను సాధించడంలో మరింత నిబద్ధతతో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్వాది దుర్గయ్య, మండల కోశాధికారి వి నరేష్, కార్యదర్శులు మట్టయ్య,వెంకటేశ్వర్లు, బాబు సతీష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా జూలూరు రమేష్ బాబు

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా జూలూరు రమేష్ బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు నుండి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవలను బలోపేతం చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు అందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతామన్నారు. వివిధ దేశాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో సేవలు కొనసాగుతున్నవి అని చెప్పారు. ఎన్నో అవార్డులు సాధించి సేవలకు వన్నెతెచ్చిన ఘనత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ది అని ఆయన అన్నారు. సైనికుల సంక్షేమ నిధి కోసం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు రూ.25 లక్షల చెక్కు అందించామన్నారు. ఈ సంవత్సరం నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు చేపట్టి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీస్కెళ్లి మరిన్ని అవార్డులు సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం పని చేస్తామని జూలూరు రమేష్ బాబు, రాజేశ్వరి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా రమేష్ బాబు దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు.





# పాఠశాల గ్రంథాలయానికి కథల పుస్తకాలు వితరణ

**చౌటుప్పల్.జనవరి 6. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలంలోని లింగోజీగూడెం గ్రామ ఉన్నత పాఠశాలకు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గ్రంథలయ పుస్తకాలు ఉచితంగా అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రముఖ రచయిత,ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాఠశాలకు వచ్చి తాను రాసిన బంతిపూలు,బహుమతి, మొలకలు, మాలిమివంటి పిల్లల కథల పుస్తకాలతో పాటు ఊగుతున్న ఉయ్యాల, బాల గేయాల పుస్తకాలను ఉచితంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ... పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథలయంలోని పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులలో పఠనాశక్తి పెరగడమే కాకుండా లోకజ్ఞానం వస్తుందని అన్నారు. అనంతరం పుస్తకదాత, రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించడం వల్ల ఆలోచనా శక్తి పెరగడమే కాకుండా,నైతిక విలువలు, సమయస్ఫూర్తి, సృజనాత్మకమైన భావాలు ఏర్పడగలవని తెలిపారు. పుస్తక పఠనంతో పిల్లలలో మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, _. ఆర్.మాధవరెడ్డి,పి.రమేష్ రెడ్డి, పి.దేవేందర్, బిందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాకిటి నరసింహారెడ్డిని సన్మానించిన గట్టు మొగులయ్య

**చౌటుప్పల్,జనవరి 06, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన వాకిటి నరసింహారెడ్డిని మంగళవారం వారి స్వగృహంలో న్యాయవాది గట్టుమొగలయ్య ముదిరాజ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది గట్టు మొగులయ్య మాట్లాడుతూ..వాకిటి నరసింహారెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో చిలువేరు వెంకటేష్, గంగనమోని కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వం తీసుకొచ్చి జి రామ్ జి చట్టాలు , నాలుగు లేబర్ కోడ్లను , విత్తన చట్టాన్ని, విద్యుత్తు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

- **కేంద్రం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభను జయప్రదం చేయండి**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ**




**మోత్కూర్ జనవరి 06(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కొడ్లను, జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్తు సవరణ చట్టం, విత్తన బిల్లును వెంటనే విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేసినారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల19న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభలో కార్మికులు, ఘర్షకులు, వ్యవసాయ కూలీ, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరు పట్టణంలోని యూటిఎఫ్ కార్యాలయంలో లేబర్ కోడ్లను, జి రామ్ జి చట్టం, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన c రౌండ్ టేబుల్ సమావేశం:: జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. వామపక్షల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టము వచ్చిందని. ఈ చట్టం వల్ల గ్రామీణ పేదలు ఆర్థికంగా తమ కుటుంబ పోషణకు ఉపాధి దొరికిందని అన్నారు. ఈ చట్టం ద్వారా కరువుల్లో, కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఎంతో ఊరట కలిగిందని అన్నారు. ఇలాంటి చట్టాన్ని బిజెపి ప్రభుత్వము ఎత్తివేయాలని కుట్రబుద్ధితో జి రామ్ జి చట్టం తెచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షమం కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి సంక్షమాన్ని రద్దుచేసి బడ పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్లకు అనుకూలంగా విత్తన బిల్లును, విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందని దీని ద్వారా రైతాంగము, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో ఉన్న సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి మోడీ ప్రభుత్వ విదానంగా మారిందని విమర్శించారు. ఈ విధానాలను తిప్పి కొట్టడానికి జిల్లా కేంద్రంలో 19న నిర్వహిస్తున్న నిరసన సభా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్స్, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్నేని స్వామి రాయుడు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పానుగుల రమేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డి. సత్యనారాయణ, వి.ఆర్.పి జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య తోపాటు ప్రజాసంఘాల నాయకులు తరిమల నరసయ్య , ఉయ్యాల అంజయ్య, యం.డి గాలిప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలి



- **బిజెపి ఆధ్వర్యంలో ధర్నా**
- **కమిషనర్ కి వినతి**

**ఆలేరు, జనవరి 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు మీద మున్సిపల్ ఆఫీస ముందు ధర్నా చేయడం జరిగింది.కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.జూనియర్ కళాశాల ప్రక్కన స్మశాన వాటిక లో చాలా సమస్యలు నసిరికం పనుల, పూర్తిస్థాయిలో ఇంకా జరగవలసిన పనులు చాలా ఉన్నాయి, విద్యుత్ పునరుత్చాలని , వెంటనే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిగా ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మొదలైన స్మశాన వాటికలు పనులు కాంట్రాక్టుల పెండింగ్ పనులు నిర్లక్షణం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు, స్థానిక ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ఆలేరులో సమస్యలను తక్షణమే స్పందించి పనులు జరిపించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్, మాజీ అధికార ప్రతినిధి తునికి దశరథ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జంపాల శ్రీను కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందేల సుభాష్,పట్టణ ప్రధాన కార్యదర్శి, ఎలగల వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుక్కరాజు,సీనియర్ నాయకులు తోట మల్లయ్య , పసుపు నూరి వీరేశం, పంపరి లక్ష్మనారాయణ, మైదం ఆంజనేయులు, ఎలగందుల సురేష్, పస్తమాంజనేయులు, పత్తి రాములు, శక్తి కేంద్రం ఇన్చార్జి ఏఎన్ఆర్ గార్డెన్ నర్సి రెడ్డి, కళ్లెం రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, ఓ బిసి టౌన్ అధ్యక్షుడు, ఎగిడి సంపత్, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, బీజన కొమురయ్య, కటకం వెంకటేష్, జూకంటి సంపత్, ఏబీవీపీ నాయకులు ఆనంద్, శివ, తదితరులు పాల్గొన్నారు,

## కరివికొండ స్వప్న అశోక్ కు ఘన సన్మానం

**చౌటుప్పల్,జనవరి 06, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బిజెపి పార్టీ నాయకులు కరివికొండ స్వప్న-అశోక్ లను ఎల్లంబాయి గ్రామ బిజెపి నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.సర్పంచిగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కొంగరి వేణు కుమార్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంది లక్ష్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి పన్నాల యుగంధర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కంది మల్లారెడ్డి,గుర్రం లింగారెడ్డి, కంకల గణేష్,కుంట్ల వెంకట్ రెడ్డి,జెల్లా శోభన్,పొట్టబట్టిని యాదగిరి,నామని నరేష్, పిల్లలమరి శ్రీనివాస్,కొయ్యడ వేణు,కర్నాటి విష్ణు, ఏలే మురళి, కంకల నరేష్ , కంకల మహేష్, గుర్రం రామకృష్ణ పాల్గొన్నారు .



## శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం,ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పెండింగ్ లపై

### జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి మెమొరాండం అందజేత

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుడిమల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, అలాగే గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ గ్రామ సర్పంచ్ జిల్లా కలెక్టర్ కి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆదర్శ పాఠశాలగా ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. ఆదర్శ పాఠశాలగా ఎంపికైనప్పటికీ భవనం శిథిలావస్థలో ఉండటం దురదృష్టకరమని, తక్షణమే నూతన భవనం లేదా మరమ్మతులు చేపట్టాలని అలాగే చదువు బోధించడానికి ఒక ఉపాధ్యాయుడు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సువర్ణ, గ్రామపంచాయతీ జీపీఓ బాలరాజు, ఉపసర్పంచ్ గాదె సైదులు, ఒకటో వార్డు సభ్యురాలు సంపంగి సత్తమ్మ, రెండో వార్డు సభ్యుడు వీరమల్ల కార్తీక్, ఐదో వార్డు సభ్యురాలు టంగుటూరి పద్మ, ఆరవ వార్డు సభ్యుడు ఉడుగు నాగరాజు, ఏడో వార్డు సభ్యుడు సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కిల్లింగ్ మాంజాకు చెక్ పడేనా..?



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలుగు ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే సంక్రాంతి పండుగ వచ్చేస్తోంది.పిల్లలు, పెద్దలు అందరూ కలిసి బిల్డింగ్?లపై రంగురంగుల పతంగులు ఎగరవేసేందుకు సిద్ధమవుతున్నారు.ఇటువంటి తరుణంలో చైనా మాంజా పేరు వింటే జనాలు బేబేలెత్తిపోతున్నారు.చూసేదుకు చిన్నపాటి దారమే అయినా ప్రాణాలు తీయటంతో వాలా పదునైంది ఈ చైనా మాంజా.ప్రభుత్వాలు చైనా మాంజాపై నిషేధం విధించినప్పటికీ, అమలు విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా రూ.5,000 జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నప్పటికీ,అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**హెచ్చరికలు ఎన్నో..ఫలితం శూన్యం..**

పతంగులు ఎగరేసేందుకు చైనా మాంజా వాడొద్దని.. విక్రయించవద్దని ప్రజాప్రతినిధులు, పోలీసులు,వివిధ శాఖల అధికారులు హెచ్చరిస్తున్నా.. స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నా విక్రయాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఫలితంగా కొందరు ప్రాణాలు కోల్పోతుండగా.. మరికొందరు ప్రమాదం అంచులదాక వెళ్లి బయటపడుతున్నారు.అయినా మార్కెట్‌లో చైనా మాంజా విక్రయానికి అడ్డుకట్ట పడడంలేదు. పోలీసులు సోదాలు చేసి కేసులు నమోదు చేస్తున్నా.. కొందరు వ్యాపారులు రహస్యంగా విక్రయాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.

**మామూలుగా వ్యవహరిస్తున్న అధికారులు**

సంక్రాంతి పండుగకు ముందు నుంచే వరుస దాడులు నిర్వహించాల్సి ఉండగా పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయ లోపంతో దాడులు చేయ డం లేదనే విమర్శలున్నాయి.జిల్లాలో ఇప్పటివరకు విక్రయదారులపై కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. ముందుగానే వ్యాపారులు అధికారులతో ములాఖత్ అయి ఎంతో కొంత ముట్టజెప్తున్నారనే ఆరోపణలున్నాయి.ఏమవుతుంది.. కేసులు అయితే చిన్న చిన్న కేసులే అంటూ వ్యాపారులు వ్యాఖ్యానించారంటే అధికారులపై ఎంత భరోసా ఉందో అర్థమవుతోంది.

**వినియోగిస్తే ఏడేళ్ల జైలు**

గాజు పూత పూసిన చైనా మాంజాను వినియోగిస్తే పక్షులు, జంతువులు, ద్విచక్ర వాహనదారులు, పతంగులు ఎగురవేసే వారికి సైతం ప్రాణహాని కలిగే అవకాశం ఉంటుందని వన్యప్రాణి ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల అభ్యర్థన మేరకు తెలంగాణ ప్రభుత్వం 2017 జూలై 17న నిషేధం విధించింది. వినియోగించిన వారికి ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానా అమలు చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పర్యావరణ రక్షణ యాక్ట్ 1986, ప్రివెన్షన్ క్రూయాల్టీ టు ఎనిమల్స్ యాక్ట్ 1960 ప్రకారం చట్టపరమైన చర్యలు అమలులో ఉండగా చైనా మాంజా జిల్లాకు ఎలా వస్తుందనేది మిస్టరీగా మారింది.ఇప్పటికైనా చైనా మాంజా బ్యాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## పతంగులు ఎగరేసేటప్పుడు నిర్లక్ష్యం వద్దు..

వ్యాపారులు నిషేధిత చైనామాంజాను విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం.సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులు ఎగురవేసే వారు చుట్టుపక్కల ఏముందో గమనించకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయి.ముఖ్యంగా రెయిలింగ్ లేని భవనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ పతంగులను ఎగరేయొద్దు.రెయిలింగ్ ఉన్న భవంతులపై కూడా తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే ఎగురవేయాలి.భవనాలపై గాలిపటాన్ని ఎగరేసేటప్పుడు సమీపంలో విద్యుత్తు తీగలు ఏమైనా ఉన్నాయో చూసుకోవాలి.రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఎగరేయొద్దు.పిల్లలు పతంగులు ఎగరేస్తున్న సమయంలో తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలి.ఎప్పటికప్పుడు జాగ్రత్తలు సూచించాలి.చైనా మాంజాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడొద్దు. ఇవి పతంగులు ఎగరేసే వారితోపాటు అవతలి వారికి కూడా ప్రమాదాలను తెచ్చి పెడతాయి.బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లో పతంగులు ఎగురవేయాలి.ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయిస్తూ పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.ప్రతి ఒక్కరూ దీన్ని గమనించాలి.సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు.



మోమిన్ పేట్ సీఐ జీ.వెంకట్

# ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు జరిగేలా సిబ్బంది పనిచేయాలని

**జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు**

**సంస్థాన్ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 06(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా చూడాలని.. డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పని చేయాలని యాదాద్రి భువనగిరి కలెక్టర్ వి. హనుమంతరావు సూచించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి మొత్తం తిరిగి చూస్తూ గదిలో చెత్త ఉండడానికి గమనించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని అందుతున్న వైద్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగళవారం ఆశా డే కావటంతో అప్పటికే ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నెలలో మండలంలో ఎన్ని డెలివరీలు జరిగాయని కలెక్టర్ అడగగా 35 డెలివరీలు జరిగాయని అందులో 9 ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగాయని సమాధానం ఇచ్చారు. 100% ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా సిబ్బంది పనిచేయాలని.. ఆ వైపుగా గ్రామంలో ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా డెలివరీలు జరిగేలా పని చేయాలని స్థానిక మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ఇద్దరూ మహిళ డాక్టర్లు ఉండటం శుభ పరిణామం అని, ప్రసవాలు పెరిగేలా పని చేయాలని వారిని ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి, తఅబశ్రీశ్రీహఅబశ్రీశ్రీశీల్దార్ పీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కే ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్,మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవీనా, జ్యోత్స్న, ఉన్నారు.

# గ్రామీణ వైద్యుల కార్పొరేట్ వైద్యం..!!



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం చేయవచ్చని ఉన్నప్పటికీ, పరిమితి దాటి క్లిష్టమైన చికిత్సలు చేయడం వలన ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలోకి చేరుకొని నానా ఇబ్బందులు పడుతున్నారు.. లాభాల కోసం రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, అవసరమైన దానికంటే ఎక్కువ మందులు ఇవ్వడం, అనవసర చికిత్సలు చేయడం వంటివి చేస్తున్నారు. సరైన రిజిస్ట్రేషన్, చట్టపరమైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల వీరు చేసే అక్రమాలకు అంతు ఉండటం లేదు. ప్రజలకు ఆర్ఎంపీ వైద్యులు అరకొర జ్ఞానంతో ఎలాంటి విద్యా అర్హతలు లేకున్నా వైద్యం అందిస్తూ ప్రాణాలు తీస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేట్ హాస్పిటల్ కి మెరుగైన వైద్యం పేరుతో పంపుతూ కమిషన్లు పొందుతున్నారని మోసం చేస్తూ లక్షల రూపాయలును దండుకుంటున్న ఆర్ఎంపీ డాక్టర్ ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలుగురు కోరుతున్నారు. చాలామంది ఆర్ఎంపీ డాక్టర్లు కొంతకాలం ఆర్ఎంపీలు తోనే తర్ఫీదు పొంది విచ్చలవిడిగా గ్రామీణ ప్రజలకు వైద్యం అందిస్తూ ఎమ్మెస్ మరియు ఎంబిబిఎస్ డాక్టర్ల కంటే గొప్పగా వైద్యం చేస్తామని మాయమాటలు చెబుతూ గ్లూకోజ్ బాటిల్స్ ఎక్కిస్తూ రక్తం ఎక్కిస్తూ అబార్షన్లు చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనేది చర్చనీయా అంశమైంది. కార్పొరేట్ హాస్పిటలతో సంబంధాల ఏర్పరచుకొని సిటీ స్కాన్, ఎమ్మారై, ల్యాబ్ మరియు ఆపరేషన్లు లలో కమిషన్లు తీసుకుంటూ అలాగే రిప్రజెంటివ్స్ ఇచ్చే కమిషన్లు తీసుకొని లక్షల రూపాయలు అర్జిస్తూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎక్కడ కూడా ఆర్.ఎం.పి డాక్టర్ల యొక్క ఆసుపత్రులని తనిఖీ చేయడం లేదని, సామాజిక స్పృహ కలిగిన ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై బ్లాక్మెయిల్ చేసినరని బెదిరింపులు అబాండాలు వేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అర్హత లేని వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలుగురు అభిప్రాయపడుతున్నారు.

# ఆక్రమణకు గురవుతున్న బావి స్థలాన్ని కాపాడాలని జోనల్ కమిషనర్‌కి వినతి



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని విమలాదేవి నగర్ లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న బావి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని స్థానికులు మంగళవారం స్థానిక జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. బావి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి అందులో బహుళ అంతస్తుల భవనం నిర్మించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని జోనల్ కమిషనర్ కు వారు ఈ సందర్భంగా వివరించారు. అనేకమార్లు మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారులకు కంప్లైంట్ చేసిన పట్టించుకోవడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ దీనిపైన చర్యలు తీసుకొని వెంటనే ఈ అక్రమ నిలిపివేయాలని కోరారు అక్రమ మార్గంలో అనుమతులు పొంది నిర్మాణాలు చేపడుతుండడంతో తాము అడ్డుకునేందుకు ఎన్ని విధాల ప్రయత్నించిన సంబంధించిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా ఆక్రమణదారులకే సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఆక్రమణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని అతని అండదండలతోనే సదరునిర్మాణదారులు భావిస్థాలాని యదేచ్ఛగా ఆక్రమించి నిర్మాణ పనులు ప్రారంభించారని వివరించారు. స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు కూడా అక్రమ నిర్మాణదారులకే సహకరిస్తున్నారని జోనల్ కమిషనర్కు ఈ సందర్భంగా సాయి సుజిత్ ఫిర్యాదు చేశారు. అతను కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయడం లేదని అన్నారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని జెడ్ సి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.



# బండి సంజయ్ ను కలిసిన దివాకర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్ మంగళవారం కేంద్ర హోమ్ సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కావున భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో తీసుకెళ్ళాలని సూచించినట్లు దివాకర్ గౌడ్ చెప్పారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గౌడు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన వేముల సుధాకర్ మానవతా దృక్పదంతో 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు వేముల ఆనంద్, వేముల నాగరాజు మామిడి సురేష్, వేముల నర్సింగ్ ,వేముల ఎల్లయ్య, వేముల కృష్ణ, వేముల వెంకటేష్, వేముల జ్యోతిబస్ ,బొడ్డు అనిల్, మంద విజయ్, వేముల వెంకటేష్, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర మంత్రులను కలిసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 06:** లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు అడ్లూర్ లక్ష్మణ్ కుమార్ లను కలిసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.లిడ్ క్యాప్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం తీసిన జీవోను తక్షణమే రద్దు చేయాలని అలాగే ఇప్పటికే ఇచ్చిన లీజును కూడా రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి లిడ్ క్యాప్ భూములను పరిరక్షించాలని కోరుతూ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మరియు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కలవడం జరిగిందని ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

# రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరి

- అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం:
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జనవరి 6 (క్రైమ్ మిర్రర్):** రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 సందర్భంగా మంగళవారం మంచిర్యాల మండలంలోని టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జీఎం & ప్రాజెక్ట్ డైరెక్టర్_ఎన్. అజయ్ మణికుమార్‌తో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధికంగా యువత మృతి చెందుతుండడం ఆందోళనకరమని అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, అతివేగం, పరిమితికి మించి లోడుతో ప్రయాణించడం వంటి కారణాల వల్ల వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిందేనని సూచించారు. జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేయడం, పశువులను రహదారులపైకి వదలడం వంటివి ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. సరైన కండిషన్‌లో ఉన్న వాహనాలనే వినియోగించాలని సూచించారు. రహదారులపై పని చేసే సిబ్బంది తప్పనిసరిగా సేఫ్టీ కిట్లు ధరించాలని, వాహనదారులకు రహదారి భద్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని జాతీయ రహదారుల సిబ్బందికి సూచించారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, వేగ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు అందేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రామ్ జి చట్టంను రద్దుచేయాలి

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ





**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 06:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి - 2025 /197 చట్టమును వెంటనే రద్దుచేసి, 2005 - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి, 2005 - మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించే విధంగా గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ గడ్డం ముత్తమ్మ,పంచాయతీ కార్యదర్శి విగ్నేష్లకు కూలీలతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీల ఉపాధి కోసం 2005లో నాటి యుపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వందరోజుల పని గ్యారంటీ చట్టం తీసుకువచ్చిందని తెలిపారు. చట్టం వల్ల గ్రామీణ ప్రాంతంలో కూలీలకు సన్న చిన్న కారు రైతాంగానికి ఉపాధి దొరికి గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులలో మార్పులు వచ్చాయని తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడా 100 రోజుల పని ప్రజల కడుపులు నింపిందని అన్నారు. ప్రధానంగా పొట్ట చేత పట్టుకొని పని కోసం వలసలు పోయే దళితులు,గిరిజనులు, వెనకబడ్డ తరగతులకు సంబంధించిన ప్రజలకు అండగా ఉండి వలసలను కూడా నివారించిందని తెలిపారు. గ్రామీణ పేదలకు ఆర్థికంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చడానికి అధికారం చేపట్టిన నాటినుండి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేసిందని విమర్శించారు. ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి కూలీలను ఉపాధి పనికి రాకుండా భయభ్రాంతులకు గురి చేసిందని విమర్శించారు. ఇప్పుడేమో మహాత్మా గాంధీ పేరును మార్చి చట్టంలో ఉన్న హక్కులన్నింటినీ తొలగించి మత కోణం నుండి జి రామ్ జి చట్టం తెచ్చి ఉపాధి కార్మికుల హక్కులను మొత్తం కాలరాసిందని విమర్శించారు. 90 శాతం బాధ్యత వహించవలసిన కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం కే పరిమితమై రాష్ట్రాల మీద పథకాన్ని వదిలేయడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 125 రోజుల పేరుతో 60 రోజులు పని బందు పెట్టడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి,పాత చట్టాన్ని కొనసాగించాలని, 200 రోజుల పని దినాలకు పెంచి రోజు కూలి 800 వందల రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు వేముల బిక్షం, గ్రామ ఉపసర్పంచ్ అనుమంతుల రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తుమ్మలగూడెం యాదగిరి, నాయకులు, వ్యవసాయ కూలీలు భాషబోయిన రాములు, బుగ్గయ్య, మరిపల్లి మల్లయ్య, బండ బీరయ్య,కే.అంజయ్య, సత్యనారాయణ, శ్రీను, ఉప్పలయ్య ,వెంకటయ్య, యాదయ్య ,లింగయ్య , సర్వయ్య, ఎల్లయ్య, యాదమ్మ, రాజమ్మ,పద్మ, అండాలు, కలమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సన్మానం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున గత నెల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ భవనంలో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసీ ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళి కృష్ణ,ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి,వార్డు సభ్యులు కొంగరి పుష్పలత,పైల్ల ప్రసన్న,గడ్డం సతీష్ గౌడ్,నాతి శంకరమ్మ,లోడి శ్రీనివాస్,బూడిద శేఖర్,ఎలగందుల సైదులు,తవిటి శైలజ,గట్టు విశాల్,రంగ సంధ్యారాణి,కూరెళ్ళ అనిల్, రాగటి మత్స్యగిరి,నోముల రజిత, నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, ప్రతికంఠం శంతన్ రాజు, యువజన మండలి సభ్యులు తవిటి రాజు,ఎలగందుల మహేష్, మల్లం నవీన్,గుండె గాని కిరణ్, నాతి మనోజ్,నాతి మల్లికార్జున్, చెరుకు వెంకటేష్,కోల అఖిల్, చెరుకు శివాజీ,కందడి మధు, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి మంచి డిమాండ్ వచ్చింది

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 06:** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి మంచి డిమాండ్ వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం రోజు అసెంబ్లీలో మాట్లాడారు. గ్రామాల్లో సరిపోను బస్సులను ఏర్పటు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని యాదగిరిగుట్ట పెద్ద డిపో కావున ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలని కోరారు. గ్రామాల్లో పాఠశాలలకు సెలవులు వచ్చిన సమయంలో బస్సులు నడవటం లేదు, పాఠశాలకు సెలవులు ఉన్నప్పుడు కూడా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు ఏర్పాటు చేయడం వల్ల,ఆర్టీసీకి మంచి డిమాండ్ ఉందన్నారు. మహిళలు అన్ని సమయంలో ఆర్టీసీబస్సు సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు. కావున యాదగిరిగుట్ట డిపోకు ఎలక్ట్రికల్ బస్సులను అందజేయాలని కోరారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వెళ్లే బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తించటం లేదు,దీని ద్వార నెలకు వచ్చే ఆలయ ఆదాయంలో డిపోకు ఎక్కువ కట్టవలసి వస్తుందని, కొండపైకి వెళ్లే బస్సుల్లో మహిళలకు కూడా మహాలక్ష్మి పథకం వర్తించే లాగా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను పునరుద్ధరించాలని కోరారు. గత పది ఏళ్లలో ఆర్టీసీ ధర్నాలు చేసి ఎంతో మంది చనిపోయారు. మన ప్రజాపాలన ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి పరిరక్షించి ఆదుకున్నామన్నారు.

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి





**పెద్దపెల్లి జిల్లా8 వ కాలనీ, క్రైమ్ మిర్రర్.జనవరి 6:** మంగళవారం 8వ కాలనీలోని బి.ఎం.ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆకుల శశి అధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి పాల్గొనడం జరిగింది. రామగుండం కార్పొరేషన్ 8వ కాలనీ పరిధిలోని 7 డివిజన్ నాయకులతో సన్నాహక సమావేశంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ,రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అజేయమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో గెలుపే అంతిమ లక్ష్యమని, సుపరిపాలన, ఖప్రజలు మెచ్చే పాలన అందించడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని అన్నారు.కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ అభ్యర్థుల విజయానికి గెలుపుకోసం కార్యకర్తలు పనిచేయాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేస్తే తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల కుమార్ గౌడ్,మారేపెల్లి శ్రీనివాస్ ఐలవేని అనిల్ కుమార్,పోట్ల వెంకటి,బద్రి దేవేందర్,లింగం నాయక్,కందుల నరహరి,అంకం కుమార్,మండ సాయి ప్రణీత్, రామంచ శ్రవణ్ ,విక్కీ,దావా రాజిరెడ్డి,పోట్ల శశాంక్ ,కండే సాగర్,చొప్పరి లక్ష్మన్ ,దూడపాక కుమార్,మీనుగు మనోహర,గండి వసంత లక్ష్మ,పూసల రాజయ్య,సారంగ పాణి,వేణు గోపాల్ రావు,అఖిల్ గౌడ్,మండ సాయి ప్రణీత్,చెట్టిపాలెం నాగేందర్,జిమ్ నరేష్,ముత్యాల బాలయ్య,దావా రాజిరెడ్డి,కోటి,రామంచ సాగర్,రమేష్ గౌడ్,కాశి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంధ కళాకారులకు విద్యార్థుల ఆర్థిక చేయూత



**త్రిపురారం : జనవరి 06 :క్రైమ్ మిర్రర్** నల్లగొండ జిల్లా త్రిపురారం మండల మరియు గ్రామ కేంద్రంలో ఉన్న లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలను ఈరోజు హైదరాబాదుకు చెందిన హార్ట్ బీట్ ఫౌండేషన్ వారు సందర్శించారు. ఈ ఫౌండేషన్ కు చెందిన కొంతమంది అంధ కళాకారులు సంగీత విభావరి నిర్వహించి తమ సంగీతం, ఆట పాటలతో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను విపరీతంగా ఆకట్టుకున్నారు. గుండె సంబంధిత జబ్బులతో బాధపడే చిన్నారులకు అండగా నిలబడుతూ హార్ట్ బీట్ ఫౌండేషన్ తరుపున ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అట్టి కళాకారులకు సహాయంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం అంతా కలిసి ఈరోజు సుమారు 30,000 (ముప్పై వేల) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారికి తమవంతు అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కందిమల్ల దామోదర్, పాఠశాల సమన్వయకర్త (కరస్పాండెంట్) తుమ్మలపల్లి వెంకటరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, వెంకట్, మోయునుద్దిన్, సైదులు, నాగరాజు, పరమేష్, ఇంద్రారెడ్డి, అనిల్ లతో పాటు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# AIPC పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కమ్మగోని చౌదరి గౌడ్ నియామకం

**పెద్దపల్లి ఎ జిల్లా క్రైమ్ మిర్రర్. జనవరి 6 న్యూస్ :** (AIPC) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కమ్మగోని చౌదరి గౌడ్ నియామకం సందర్భంగా, కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చౌదరి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా డా. G. Aditya Reddy eT]jáTT Praveem Chakravarty తనపై చూపిన విశ్వాసం, మార్గనిర్దేశం మరియు నిరంతర ప్రోత్సాహానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రివర్యులు వాతీఱుస్త్ముతీ ఝఎబ గారికి ప్రతేక కృతజ్ఞతలు. పెద్దపల్లి జిల్లాలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, వివిధ రంగాలకు చెందిన ప్రొఫెషనల్స్‌ను సమన్వయం చేయడం, కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించడం తన ప్రధాన లక్ష్యలని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందిస్తూ, పార్టీ సిద్ధాంతాలు మరియు విలువలను ప్రజల్లోకి తీస్కుళ్లేందుకు నాయకత్వంతో సమన్వయంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.






# విధుల పట్ల నిర్లక్ష్యం గ్రామ పాలనాధికారిపై సస్పెన్షన్

**పెద్దపల్లి/జిల్లాఓదెల,జనవరి క్రైమ్ మిర్రర్ 6:** పెద్దపల్లి జిల్లాలో రెవెన్యూ శాఖలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కీలక చర్యలు తీసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అత్యవసర సమయాల్లో కార్యాలయానికి హాజరు కాకపోవడం, అధికారిక ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం వంటి ఆరోపణలపై ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామ పాలనాధికారి సకినారపు మొగిలిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణ విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని, ఈ కాలంలో హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ చర్య ప్రజాసేవలో అలసత్వానికి చోటు లేదన్న స్పష్టమైన సందేశంగా నిలిచింది.

# ఎంపిడిఓ తహాశీల్దార్ లను సన్మానించిన సర్పంచ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,తహాశీల్దార్ నరేష్ లను సోలిపురం సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ సాధారణంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.,గ్రామ అభివృద్ధి గురించి చర్చించారు.

# జాస్ టాలెంటో ఫియెస్టా విద్యార్థుల ప్రతిభలకు వేదిక

**భువనగిరి,జనవరి 06(క్రైమ్ మిర్రర్):** నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా 'జాస్ టాలెంటో ఫియెస్టా ఈనెల 8 9 తేదీలలో సుమంగళి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (బచ్పన్, అకడమిక్ హైట్స్, హ్యాపీ మెడోస్ స్కూల్స్) చైర్పర్సన్ తీగల విజయలక్ష్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మేనేజ్‌మెంట్ రూపొందించిందని, పిల్లల ప్రతిభలు, ప్రయత్నాలు, విద్యా దృష్టిని సమాజానికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాధికారి, గ్రంథల చైర్మన్, ప్రముఖులు, విద్యావేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పెంచికల్‌పేట్ గ్రామ సమస్యలు, సింగరేణి సిఎస్ఆర్ నిధులపై వినతి పత్రం ఇచ్చినా పల్లె నారాయణ

**పెద్దపల్లి జిల్లా మంతిని క్రైమ్ మిర్రర్ జనవరి 6:** మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెంచికల్‌పేట్ గ్రామానికి సంబంధించిన పలు మౌలిక సమస్యలు మరియు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ (జూ=) నిధుల వినియోగంపై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో త్రాగునీటి సమస్య, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, పాఠశాల వసతులు, ఆరోగ్య సేవలు వంటి మౌలిక అవసరాలపై ఆర్డీవో గారి దృష్టికి తీసుళ్లారు. అలాగే, సింగరేణి సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులు పెంచికల్‌పేట్ గ్రామ అభివృద్ధికి కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని పల్లె నారాయణ కోరారు. గ్రామాభివృద్ధిపై సానుకూల స్పందన చూపిన మంథని ఆర్డఓ గ్రామా సందర్శనకు వచ్చి సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం దిశగా చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, నాయకులు భూతపల్లి సాయి క్రిష్ణ పాల్గొన్నారు.

# ట్రస్మ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మహాసయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రస్మ ఆధ్వర్యంలో రోడ్ల ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కొరకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి మెజీషియన్ రామకృష్ణ కళ్ళకు గంతలు కట్టుకొని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ గౌడ్, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్లో జరిగిన విద్యార్థిని విద్యార్థుల అవగాహన సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సెల్ ఫోన్లతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మైనర్ యువకులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చరాదని వారు అన్నారు. నేటి బాలలే రేపటి ఆదర్శ పౌరులుగా ఉండాలని పేర్కొన్నారు. మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇరుగుపొరుగు వారితో పాటు తమ తల్లిదండ్రులకు అక్కలకు,అన్నలకు



భద్రతా నియమ నిబంధనలను సూచించి పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి,మాంటిసోరి కరస్పాండెంట్ కొండూరు బాలరాజు, వెల్వర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మ,కొంతం బిక్షపతి, గుర్నాథ్ పల్లి మల్లేశం, మల్లం వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జి స్వామి రాజ్, జయరాణి, అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు కొరత తీర్చేందుకు 25 కేవీప ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు

**త్రిపురారం : జనవరి 06 : క్రైమ్ మిర్రర్:** గ్రామాలలో విద్యుత్తు కొరత ఎప్పటికీ తీరని సమస్యగానే ఉండిపోతోంది. అలాంటి సమస్యలను తీర్చడం కత్తిమీదిసాము అనే చెప్పాలి. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరు గ్రామంలో లోఓల్టేజీ సమస్య ఎప్పుడూ ఉంటూనే ఉంది. అయితే దానిని సవాలుగా తీసుకున్న నూతన సర్పంచ్ ధానావత్ వెంకట్రాం నాయక్, నాగార్జున సాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నిధుల క్రింద కొత్తగా 25 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి ఈరోజు మాటూరు గ్రామంలో ఏర్పాటు చేసి లోఓల్టేజీ విద్యుత్తు సమస్యను కొంత సవరించారు. త్రిపురారం మండలం విద్యుత్తుశాఖ సహాయక ఇంజనీరు బాలు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లైన్ మెన్ భాస్కర్ రెడ్డి, జూనియర్ లైన్ మెన్ నాగయ్య, హెల్పర్ శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, డీలర్ రాములు నాయక్, హరిలాల్, రమేష్, యాంకులు సైదా, పత్తి, చందా సేవ, గ్రామ సిబ్బంది సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# రామగిరిలో పాఠశాలల నిర్మాణాలు, లక్ష్మీనగర్ -సమస్యలపై కలెక్టర్ పరిశీలన

**పెద్దపెల్లి జిల్లారామగిరి, క్రైమ్ మిర్రర్ జనవరి 6 :** న్యూస్‌పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో మంగళవారం కోయ శ్రీ హర్ష విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా చందనాపూర్ హైస్కూల్, రత్నపూర్ హైస్కూల్‌లలో కొనసాగుతున్న నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు వంటి మౌలిక సదుపాయాలు గడువులోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం రత్నపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీని సందర్శించి, అక్కడి పునరావాసం & పునర్నిర్మాణం (=&=)కు సంబంధించిన సమస్యలను స్థానికుల నుంచి తెలుసుకున్నారు. ఇళ్ల స్థితి, మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు.



# పట్టపగలు వృద్ధురాలిని నిర్బంధించి దోపిడీ

ముఠాలో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు బాధితురాలు చెబుతున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్‌లోని పద్మానగర్‌లో ఉండే సుగుణమ్మ (68) కొడుకు లండన్‌లో నివాసముంటుండగా ఆమె ఒంటరిగా నివాసముంటున్నది. ఇటీవల ఆ మె కొడుకు లండన్ నుంచి వచ్చి, వ్యాపారం పని నిమిత్తం బయటకు వెళ్లాడు. ఇంట్లో ఆమె ఒంటరిగా ఉంటుంది.కాగా మంగళవారం మధ్యాహ్నం ఒక మహిళ ఇంట్లోకి వచ్చి ఆమెతో మాట్లాడింది. ఇంట్లో ఎవరూ లేరని గుర్తించి ఆమె వద్ద ఉన్న స్ప్రే తీసుకొని వృద్ధురాలి ముఖంపై చల్లి, బయట ఉన్న తమ ఇద్దరు అనుచరులకు ఇంట్లోకి రావచ్చంటూ సిగ్నల్ పంపించింది. ఆ తరువాత ఆమె ఆరుస్తుంటే ఇంట్లోకి వెళ్లిన ఇద్దరు నిర్బంధించి ముఖానికి పిల్లో(మెత్త) అదుపెట్టి అరవకుండా చేశారు. మరో మహిళ ఇంట్లో ఉన్న బీరువాలను వెతకడం ప్రారంభించింది. గంటకుపై ఇంట్లోని అన్ని ప్రాంతాలు వెతికి బీరువా తాళాలు ఆమె వద్ద నుంచి లాక్కున్నారు. బీరువా తెరిచి చూడగా అందులో ఉహించినంత ఆభరణాలు కనిపించలేదు. బీరువాలోని లాకర్ తెరిచేందుకు శతవిధాల ప్రయత్నించారు, అది ఓపెన్ కాకపోవడంతో వృద్ధురాలిని చితక బాధి, లాకర్ తాళాలు ఎక్కడున్నాయంటూ బెదిరించారు. లాకర్ తాళాలు తన వద్ద లేవని వృద్ధురాలు చెప్పగా ఆమె ఒంటిపై ఉన్న బంగారు గొలుసు, గాజులు, ఉంగరాలు సుమారు 11 తులాల వరకు తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు.